JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । సోమవారం 27-04-2026
Medchal - Malkajgiri । Monday 27-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 330
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 330 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




# పవన శక్తిలో భారత్ విశ్వరూపం

- ప్రపంచంలో నాలుగో స్థానం
- 2030 నాటికి 100 గిగావాట్ల లక్ష్యం
- గరిష్ట డిమాండ్ వేళ ఆపద్బాంధవి

**జయభేరి, న్యూఢిల్లీ :**

స్వచ్ఛమైన ఇంధన వనరుల వేటలో భారతదేశం మరో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. దేశ పవన శక్తి సామర్థ్యం 56 గిగావాట్ల మార్కును అధిగమించి కొత్త శిఖరాలకు చేరుకుంది. ఆదివారం నిర్వహించిన 133వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని గర్వంగా ప్రకటిస్తూ, దేశం సాధించిన ఈ మైలురాయిని అభినందించారు. ప్రస్తుతం పవన శక్తి ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశంగా అవతరించడం విశేషం. ప్రధాని తన ప్రసంగంలో పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన భద్రత ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. "భారతదేశం ఇటీవల పవన శక్తిలో కీలక మైలురాయిని సాధించింది. గడిచిన ఏడాది కాలంలోనే అదనంగా 6 గిగావాట్ల సామర్థ్యాన్ని జోడించాం. ఇది కేవలం పర్యావరణం గురించే కాదు; మన భవిష్యత్తును సురక్షితం చేయడం గురించి" అని మోదీ వ్యాఖ్యానించారు. విద్యుత్తును ఆదా చేయాలని, స్వచ్ఛమైన శక్తి ఆవిష్కరణల్లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**2030 నాటికి 100 గిగావాట్లే లక్ష్యం..**

కేంద్ర కొత్త, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించిన వివరాల ప్రకారం.. 202526 ఆర్థిక సంవత్సరం పవన శక్తి రంగంలో అత్యుత్తమ ఫలితాలను అందించింది. దేశంలో 150 మీటర్ల హబ్ ఎత్తు వద్ద ఏకంగా 1,164 గిగావాట్ల పవన శక్తి సామర్థ్యం ఉందని అంచనా. ఈ అపారమైన అవకాశాలను అందిపుచ్చుకుంటూ, 2030 నాటికి 100 గిగావాట్లు, 2036 నాటికి 156 గిగావాట్ల లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 2070 నాటికి 'నెట్ జీరో' (నికర సున్నా ఉద్గారాలు) లక్ష్యాన్ని సాధించడంలో ఈ రంగం వెన్నెముకగా నిలవనుంది. పవన శక్తి కేవలం సౌర శక్తికి ప్రత్యామ్నాయం మాత్రమే కాదు, దానికి సరైన తోడుగా నిలుస్తోంది. ముఖ్యంగా సాయంత్రం, రాత్రి సమయాల్లో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు పవన విద్యుత్ ఉత్పత్తి గరిష్ట స్థాయికి చేరుతుంది. దేశంలోని మొత్తం పవన విద్యుత్తులో సుమారు 45 శాతం ఉత్పత్తి గరిష్ట డిమాండ్ వేళల్లోనే జరుగుతుండటం ఇంధన వ్యవస్థను స్థిరీకరించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం మరో 28 గిగావాట్ల పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉండటం భారత్ దూకుడుకు నిదర్శనం.



## ప్రజలకు మరింత చేరువగా
# ప్రజావాణి సేవలు

ప్రజావాణి కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అర్జీలను స్వీకరిస్తోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో అర్జీలను స్వీకరిస్తుండగా.. జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వెంటనే ప్రజావాణి సేవలను రెవిన్యూ డివిజన్ స్థాయిలో ప్రారంభించాలని.. త్వరంలోనే మండల స్థాయికి కూడా విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే పరిష్కార వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు.

- వెంటనే రెవిన్యూ డివిజన్ స్థాయిలో అమలుకు సీఎం ఆదేశాలు
- త్వరలోనే మండల స్థాయిలోనూ అమలు చేయాలని ఆదేశం

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, వాటిని వెంటనే పరిష్కరించడం కోసం తెలంగాణలో 'ప్రజావాణి' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. 2023 డిసెంబర్ 8న సీఎం రేవంత్ రెడ్డి ప్రజాభవన్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా భవన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి వారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం వల్ల దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు సైతం పరిష్కారం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ ఆర్డీలో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు సీఎంవో అధికారులను ఈ మేరకు ఆదేశించారు. ప్రజావాణి సేవలను వెంటనే రెవిన్యూ డివిజన్ స్థాయిలో ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. త్వరలోనే మండల స్థాయికి కూడా విస్తరించాలన్నారు. దీని వల్ల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం ఉండదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ప్రజావాణికి వచ్చే సమస్యల పరిష్కారానికి అన్ని స్థాయిల్లోనూ అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని సీఎంవో అధికారులను సీఎం ఆదేశించారు.

...మిగతాది 2 లో

# 'పెట్రో' కష్టాలు తీరేదెన్నడు?




- పెట్రోల్, డీజిల్ కొరత.. బంకుల మూసివేత..
- క్యాన్లలో తీసుకెళ్తుండటంతో నిల్వలు ఖాళీ
- కృత్రిమ కొరత సృష్టిస్తే బంకులను సీజ్ చేస్తాం
- వాహనదారులు ఆందోళన చెందవద్దు
- ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు..!!

**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 26 :**

ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరత కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తోంది. పలు జిల్లాల్లో పెట్రోలు బంకులు మూసివేసారు. దీంతో.. ప్యానిక్ కొనుగోళ్లతో ఒక్కసారిగా 50 శాతంపైగా డిమాండ్ పెరిగినట్లుగా అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని 4,510 బంకుల్లో 10 శాతం బంకులు సరఫరా లేక మూతపడినట్లు తెలిపారు. ప్రస్తుత కొరత.. బంకుల మూసివేత పైన సీఎం చంద్రబాబు సమీక్ష చేసారు. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా కొరతతో బంకుల మూసివేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. జిల్లాల వారీగా ప్రస్తుత పరిస్థితిని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 4,510

...మిగతాది 2 లో



# వంట నూనెల కల్తీ దందాకు చెక్

- విడి వంట నూనెల అమ్మకాలపై నిషేధం
- వ్యాపారులకు 15 రోజుల గడువు ఇచ్చిన హెచ్‌ఫాస్ట్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో ఆహార ఉత్పత్తుల కల్తీ తీవ్ర సమస్యగా మారుతోంది. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. కల్తీ నూనెలు భారీ మొత్తంలో పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ పరిధిలో విడిగా వంట నూనెలను విక్రయించడంపై నిషేధం విధించింది. 15 రోజుల్లోగా విడి నూనెల అమ్మకాలను నిలిపేయాలని వ్యాపారులను ఆదేశించింది. ఇక నుంచి ప్యాకెట్లు, టిన్‌లలో మాత్రమే వంట నూనెలను విక్రయించాలని వ్యాపారులను ప్రభుత్వం ఆదేశించింది.

...మిగతాది 2 లో



# వాహనదారులకు అలర్ట్

- ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాఫిక్ ఆంక్షలు
- ఆదివారం నుంచి అమల్లోకి వచ్చిన ఆంక్షలు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఎలివేటెడ్ కారిడార్ పనుల కారణంగా ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ఆంక్షలు విధించారు. వరంగల్ వైపు వెళ్లే రూట్‌ను మార్చివేశారు. అలాగే వరంగల్ వైపు వెళ్లే బస్సులు

...మిగతాది 2 లో

3 లో

## ఎస్.. వీడి వైన్స్..! మెయిన్ రోడ్డు మీద పార్కింగ్

# కవిత టీఆర్ఎస్ పార్టీపై బీఆర్ఎస్ గురి



- ఈసీకి కంప్లైంట్ ఇచ్చే ప్లాన్.. వర్కవుట్ అవుతుందా?
- తెలంగాణ రాజకీయాల్లో కొత్త సంచలనం
- కవిత 'టీఆర్ఎస్'పై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో ఏప్రిల్ 25, 2026న మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగిన భారీ సభలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్). ఇది బీఆర్ఎస్ (మునుపటి తెలంగాణ రాష్ట్ర సమితి) అసలు సంక్షిప్త పేరును పోలి ఉండటంతో తెలంగాణ రాజకీయాల్లో ఇది వివాదాస్పదంగా మారింది.

...మిగతాది 2 లో

# చెరువులోకి కలుషిత డ్రైనేజీ నీరు

- చేపల మృత్యువాత

జయభేరి, మేడ్చల్ :



గుండ్లపోచంపల్లి పరిధి గుండ్ల, నీళ్ల చెరువు పరిసర ప్రాంతాల్లో నిర్మించిన విల్లాస్ నుంచి డ్రైనేజీ నీటిని సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (STP) లేకుండానే మురుగు నీటిని చెరువులో కలపడం వల్ల నీటి నాణ్యత క్షీణించి, చేపలు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయని స్థానిక మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
చెరువులోకి చేరుతున్న కలుషిత నీటిలో రసాయనాలు, బ్యాక్టీరియా, విషపూరిత పదార్థాలు అధికంగా ఉండటంతో నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోయి చేపలు మృత్యువాత పడుతున్నాయని దింతో చెరువుపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
చేపల మరణంతో చేపల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు వేటకు వెళ్లే మత్స్యకారులకు ఆదాయం లేకుండా పోతోందని లక్షల్లో నష్టం వాటిల్లుతున్నాయని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, విల్లాస్ నుంచి వచ్చే డ్రైనేజీ నీరు నేరుగా చెరువులో కలుస్తుండటంతో నీరు నల్లగా మారి దుర్వాసన వల్ల చెరువుల్లో చేపల మృతికి కారణమయ్యాయని తెలిపారు. ఈ సమస్యపై కాలుష్య నియంత్రణ శాఖ, స్థానిక మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తప్పటి హనుమంత్, ఉద్ధమర్రి రాజు, చందర్, నర్సింహా, పలు 8మత్స్యకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచింది

- విక్రమ్ రెడ్డి

జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 26:

ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందని మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పట్టోళ్ళ విక్రమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ లు అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో బీజేపీ కొరివి కృష్ణ ముదిరాజ్ తో పాటు, వారు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మన్ కీ బాత్ ను వీక్షించారు. ఈ సందర్భంగా విక్రంరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారని వెల్లడించారు. దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ప్రపంచ దేశాలకు పోటీగా నిలుస్తుందని, ఇదంతా మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే అన్నారు. ఇక ఈ మన్ కీ బాత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కొరివి కృష్ణ ముదిరాజ్ కీలక పాత్ర పోషించారు. పార్టీ కార్యకర్తలను సమిష్టిగా కలుపుకొని పోతూ మరోసారి తన నాయకత్వ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ మోర్చ అధ్యక్షుడు భీమా నాయక్, మాజీ యువ మోర్చా అధ్యక్షుడు జీవీకే యాదవ్, సీహెచ్ వెంకటేష్ ముదిరాజ్, పాక మల్లేష్ ముదిరాజ్, గుదె రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని అడ్డాకుల మండలం ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన నర్వ బాలన్నకు ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఎల్ఓసి అందజేశారు. నర్వ బాలన్న హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పత్రిలో గుండె సంబంధిత చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ అతని వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2.5 లక్షల ఎల్ఓసిని ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు.

## దేవరకద్ర మున్సిపాలిటీలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు




జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించడంతో అధికారికంగా ఈ వేడుకలను స్థానిక మున్సిపాలిటీ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ లతోపాటు స్థానిక కౌన్సిలర్లు, ఆర్యవైశ్యులు, మున్సిపాలిటి సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.. వీడి వైన్స్..!
# మెయిన్ రోడ్డు మీద పార్కింగ్

- తప్ప తాగడం, ఎక్కడపడితే అక్కడ పార్కింగ్లు చేయడం ఎవరైనా అడిగితే తగవు లాడడం
- అడిగేవాడు లేదు పట్టించుకునే అధికారి రాడు
- చేతివటం బాగా తడిపినట్టుంది
- అందుకే కాబోలు.. అధికారులు ఇటువైపు రారు...
- చెంగిచెర్ల నుంచి చర్లపల్లి మెయిన్ రోడ్డు మీద ఎస్వీడి వైన్స్ వినియోగదారుల పార్కింగ్ తో పాదాచారులు, వాహనదారుల ఇబ్బందులు...
- దీనికి సమాధానం చెప్పేది ఎవరు...!?



జయభేరి, మేడిపల్లి :

చెంగిచెర్ల చర్లపల్లి మెయిన్ రోడ్డు మీద వైన్స్, రోజంతా ఫుల్ బిజీగా నడుస్తోంది.. ఇందులో వింత ఏముంది అనుకుంటున్నారా... అసలు కథ ఇక్కడే ఉంది. ఇదిగో మీరు చూస్తున్న ఈ పార్కింగ్ అస్సలు పద్ధతిగా ఉందో చెప్పండి.. ఇటువైపు వచ్చే పాదాచారులు వాహనదారులు ఈ పార్కింగ్ ద్వారా నానా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకు ఇలా పెడుతున్నారు. అంటే గల్లాలు పట్టుకొని కొట్టే విధంగా మందు బాబుల వీరంగం అంతా ఇంతా ఉండదు. వాస్తవానికి చెంగిచెర్ల చర్లపల్లి మెయిన్ రోడ్డు మీదనే ఉన్న ఈ ఎస్ విడి వైన్స్ కు కనీసం పార్కింగ్ స్థలం ఉందో లేదో తెలియదు.. రోడ్డుపైనే పార్కింగ్ లు పెట్టడం అటు పాదాచారులకు ఇటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం పరిపాటిగా మారిపోయింది.. దీనిపై పాదాచారులు ఎవరో ఒకరు ప్రశ్నిస్తే వారిపై విరుచుకుపడుతూ మందుబాబుల వీరంగం అంతా ఇంతా ఉండదు ప్రాణం పోయేంత గొడవ అక్కడ జరుగుతోంది. వాస్తవానికి అధికారులు ఇటువైపు వస్తారా రారా అసలు ఎవరికీ తెలియదు. అంతేకాదు ఇక్కడ వైపు ట్రాఫిక్ నియమ నిబంధనలు కూడా వర్తించవు.. ఎందుకంటే ఎస్ వి డి వైన్స్ ఇస్తున్న చేతివాటానికి బాగా అలవాటు పడ్డారు ఏమో తెలియదు కానీ.. మొత్తానికి మందు తాగడం ఆపై తమ వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయడం దాని ద్వారా పూర్తిగా ఇబ్బందిగా మారుతోంది దీనిపై అధికారులు పోలీసులు తగిన చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కాంగ్రెస్ నాయకుడి దూడల నరేష్ గృహప్రవేశం

- మహ్మద్ అఫ్జల్ ఖాన్



జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 26:

శామీర్ పేటలో కాంగ్రెస్ నాయకులు దూడల నరేష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. కాగా ఈ వేడుకకు సీనియర్ ఉద్యమనాయకులు అఫ్జల్ ఖాన్ హాజరై నరేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను నరేష్ దంపతులు శాలువాలతో సన్మానించి మెమోంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, దూడల నాగేష్, వేణుగోపాల్, చాంద్ పాషా, గొలుసుల విష్ణు, సునీల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్, శేఖర్ లతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా తోటకూర జంగయ్య కుమారుడి వివాహం

జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 26:

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కుమారుని వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి హాజరై, వధూవరులను ఆశీర్వదించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు ఆనందంగా, ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ, వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వజ్రేష్ యాదవ్ కుటుంబం ఎప్పుడూ ప్రజా సేవలో ముందుండి పనిచేసే కుటుంబమని కొనియాడారు. ఈ వివాహం రెండు కుటుంబాల కలయిక మాత్రమే కాకుండా, సమాజంలో స్నేహ బంధాలను మరింత బలపరిచే శుభ ఘట్టమని పేర్కొన్నారు. వివాహ వేడుకకు జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. సంప్రదాయ పద్ధతుల్లో, ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వివాహం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, ఆతిథ్య సత్కారం అందరినీ ఆకట్టుకుంది. మొత్తం కార్యక్రమం ఘనంగా, క్రమబద్ధంగా నిర్వహించబడటంతో ఈ వేడుక మరపురాని ఘట్టంగా నిలిచింది.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బి.ఎం.ఎస్ కృషి చేస్తోంది

జయభేరి, మేడ్చల్ :



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం భారత మజ్దూర్ సంఘ్ నిరంతరం కృషి చేస్తోందని బి.ఎమ్.ఎస్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలో బి.ఎమ్.ఎస్ సంఘం ఆధ్వర్యంలో భావన నిర్మాణ కార్మికుల కోసం భద్రత ఇన్సూరెన్స్ ఐడి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు సామాజిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు, బీమా, పెన్షన్, పిల్లల విద్యా సహాయం వంటి అంశాలపై సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, కనీస వేతనాలు అమలు కావడం, ప్రమాద బీమా, సంక్షేమ బోర్డు ప్రయోజనాలు అందించడం కోసం సంఘం పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు వి.తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పి మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉప కార్యదర్శి భార్గవ్ కృష్ణ, జిల్లా కార్యదర్శి అంబటి కృష్ణారెడ్డి, మేడ్చల్ కోశాధికారి ఎం నరసింహ రెడ్డి, బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్, సంఘటన కార్యదర్శి ఈ కేశవులు, ఆఫీస్ కార్యదర్శిలు జె రమణయ్య, ఏ మనోహర్, వై గణేష్ మేడ్చల్ ఉపాధ్యక్షులు యుద్ధం ఏడుకొండలు, సలహాదారులు జి చెన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, భవన్ నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ దశదినకర్మకు హాజరైన భాస్కర్ రెడ్డి

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండలం ఇస్రంపల్లిలో ఆదివారం మృతి చెందిన రిపోర్టర్ పసుపుల మన్యంకొండ దశదినకర్మ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సోదరుడు జి.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను భాస్కర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుందాం..

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- పాత మొల్గరలో మల్లప్ప పండుగ, సల్కాలపురంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



జయభేరి, దేవరకద్ర :

మన సంస్కృతి, సాంప్రదాయాలను పది కాలాలపాటు పరిరక్షించుకోవాల్సిన కనీస బాధ్యత మనందరిపై ఉందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం పాత మొల్గర లో ఆదివారం మల్లప్ప పండుగ వేడుకలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన పలు పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే సల్కలపురం లో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని పలు పూజా కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్ ను వేడుకల నిర్వాహకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ నృసింహుని జయంతి ఉత్సవాలు



జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 :

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నేత్రపర్వంగా నృసింహ జయంత్యోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం విష్వక్సేనారాధన,వాసుదేవ పుణ్యాహవచనం, రక్షా బంధనం,రుత్విక్ వరణం,కుంకుమార్చన అనంతరం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి అలంకార సేవలో యాగశాల ప్రవేశాన్ని వేదపండితులు, పారాయణికులు,అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మృత్సం గ్రహణం, అంకురారోపణము, మండపద్వారతోరణ పూజ, అగ్నిప్రతిష్ట,మూర్తి కుంభ ఆరాధన,మూల మంత్ర మూర్తి మంత్ర హవనములు, నిత్య పూర్ణాహుతిని అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. సాయంత్రం నిత్య హవనములు, శ్రీలక్ష్మీ నృసింహ సుదర్శన మూల మంత్ర హనవములను నిర్వహించిన అనంతరం స్వామి వారిని శ్రీ తిరువేంకటపతిగా అలంకరించి ఆలయ తిరుమాడా మీదుల్లో ఊరేగించగా భక్తులు దర్శించుకొని తరించారు. స్వామి,అమ్మవార్ల దర్శనార్ధం వచ్చిన భక్తులకు నృసింహ జయంత్యోత్సవాలను అర్చకులు వివరించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మా మూర్తి, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్,డిఈవో నవీన్ కుమార్ పాటు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**యాదగిరీశుడి సేవలో రాష్ట్ర ఇంటిలిజెన్స్ డీజీ అనిల్ కుమార్ దంపతులు**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఇంటిలిజెన్స్ డీజీ అనిల్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆదివారం యాదగిరిగుట్టకు వచ్చిన ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామి వారి లడ్డు ప్రసాదం,జ్ఞాపికను అందజేశారు.



## రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

జయభేరి, దేవరకద్ర :

అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మరియు భూత్పూర్ మండలం కొత్త మొల్గర, వెల్కిచర్ల గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాము పండించిన పంటను ప్రభుత్వమే ఏర్పాటు చేసే చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి



జయభేరి, దేవరకద్ర :

నిరుపేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సతీమణి కవితా మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండలం చర్లపల్లి అశోక్‌సంధ్యా, మరియు రవిరాదల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి, సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన హైకోర్టు న్యాయవాది



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్న చింతకుంట మండలం చిన్న వడ్డేమాన్ లో ఆదివారం డోలు నాగరాజు కుమారుడు చంద్రశేఖర్ వివాహానికి హైకోర్టు న్యాయవాది, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

## ఫలించిన ఉప్పల్ ఎమ్మెల్యే కృషి

- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం
- నెరవేరిన ఉప్పల్ నియోజవర్గ పేద ప్రజల కోరిక
- 100 పడకల ఆసుపత్రి కి భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



జయభేరి, ఉప్పల్ :

మల్లాపూర్‌లో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మల్లాపూర్ డివిజన్, పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సమీపంలోనే అందించాలనే లక్ష్యంతో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తరువాత అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అలాగే, అత్యవసర చికిత్స, ప్రసూతి సేవలు, సాధారణ వైద్య సేవలు, పరీక్షా కేంద్రాలు వంటి విభాగాలతో ఈ ఆసుపత్రి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో SE సునీత, మాజీ కార్పొరేటర్లు, అధికారులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గాయత్రీమాత ఆలయంలో ఘనంగా హిందూ సమ్మేళనం

జయభేరి, మేడిపల్లి :



బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీనగర్ బస్తీలో గల శ్రీ గాయత్రీమాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలో 'హిందూ సమ్మేళనం' కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మికతను చాటుతూ ఈ కార్యక్రమాన్ని లక్ష్మీనగర్, గాయత్రీనగర్ ఫేస్1, ఫేస్2, ఆంజనేయ నగర్, సాయి మారుతీ నగర్, వెంకటేశ్వర కాలనీ, కేశవ నగర్ కాలనీల వాసుల సంయుక్త ఆధ్వర్యంలో కన్నుల పండువగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వక్త ముప్పారపు వెంకట సింహ చల శాస్త్రి, ముఖ్య వక్త చిన్నము రాజు, మహిళా వక్త dr పి లలిత వాణి తమ ప్రసంగతో హిందు సమాజం గురుంచి వివరించారు. ఈ సమ్మేళనంలో ఈ పరిసర కాలనీల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానికులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ, సనాతన ధర్మ విశిష్టత, సమాజంలో ప్రజల మధ్య ఐక్యత తదితర అంశాల గురించి ఈ సమ్మేళనంలో ప్రధానంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ పోరుబాట

- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

జయభేరి, పరకాల, ఏప్రిల్ 25:




విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నిర్వహించనున్న పోరుబాటకు సంబంధించిన పోస్టర్‌ను తన నివాసంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద సుమారు రూ.8 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో వారు ఉన్నత విద్య లేదా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యల దృష్ట్యా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, కాకతీయ యూనివర్సిటీ రజక సంఘం ఇన్‌చార్జ్ కోరపెల్లి రాజేష్, బొమ్మ ఉజ్వల్, నడికూడ మండల అధ్యక్షుడు ధురిశెట్టి రేవంత్, పరకాల రూరల్ అధ్యక్షుడు గొట్టే అజయ్, కంటత్మకూర్ గ్రామ అధ్యక్షుడు గుడికందుల శివ, ఐలోని అభిషేక్, గంధ్రకోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణనలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలి

- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

జయభేరి, యాదగిరిగుట్ట :



జనాభా లెక్కల స్వీయ గణనలో ప్రజలంతా చురుగ్గా పాల్గొని వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సూచించారు. ఆదివారం యాదగిరిగుట్టలో ఆయన నివాసంలో కుటుంబ సమేతంగా జనాభా లెక్కల స్వీయ గణన కార్యక్రమంలో బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. వ్యక్తిగత వివరాలు,కుటుంబ నిర్మాణం,విద్య,ఉపాధి తదితర అంశాలను సమగ్రంగా నమోదు చేయడం జరిగిందని, నమోదు చేసిన వివరాలకు సంబంధించిన ధృవీకరణ ప్రతులను యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా కోఆర్డినేటర్ రవి నాయక్, సిఈఓ శ్రీనివాస్ సమక్షంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అందజేశారు.

ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రతి కుటుంబం స్వీయ గణన కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలను నమోదు చేయాలని సూచించారు.

ప్రతి గ్రామాలు,పట్టణాలు తేడా లేకుండా ప్రతి ఇంటికీ ఈ ప్రక్రియ చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ ప్రత్యక్షంగా అందుబాటులో ఉన్న సదుపాయాల ద్వారా తమ కుటుంబ వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చని, దీనివల్ల భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా రూపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

## మైలవరంలో ఇంధన కొరత

జయభేరి, మైలవరం :




ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఇంధన కొరత తీవ్రమైంది. శుక్రవారం సాయంత్రం నుండి పెట్రోల్ బంకుల్లో ఇంధనం లేకపోవడంతో వాహనాలు కిలోమీటర్ల మేర క్యూ కట్టాయి. ఏదో ఒక సమయానికి ఇంధనం వస్తుందనే ఆశతో వాహనదారులు బంకుల వద్ద వేచి చూస్తున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.ఆయిల్ కంపెనీలు సరఫరా తగ్గించడంతో పెట్రోల్ బంకులు ఖాళీ అయ్యాయి. దీనివల్ల వరి కోతలు నిలిచిపోయాయి, ఆక్వా చెరువులకు ఏరియేటర్లు నడపలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. క్రెడిట్ సౌకర్యం రద్దు కావడం డీలర్లకు అదనపు సమస్యగా మారింది. వాహనదారులు,రైతులు వెంటనే సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు.




## మహిళ అదృశ్యం

జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడలోని వెంకట సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కుమ్మటి శ్రీకాంత్ తన భార్య చిట్టెం ప్రశాంతి (26) అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరు 2105 2021న పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు అర్పిత్ (4) అనే కుమారుడు ఉన్నాడు. ఈనెల 25న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో దంపతుల మధ్య ఆహార విషయంపై స్వల్ప వివాదం జరిగింది. అనంతరం రాత్రి 10 గంటల సమయంలో శ్రీకాంత్ తన కుమారుడిని తీసుకుని తన తండ్రి ఇంటికి వెళ్లారు. రాత్రి 11 గంటల సమయంలో తిరిగి వచ్చేసరికి ఇంటిలో తన భార్య కనిపించలేదు. వెంటనే ఆమెకు ఫోన్ చేయగా మొబైల్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి, మహిళ ఆచూకీ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## వెబ్ సిరీస్ పేరుతో తిండి పెట్టకుండా వేధించారు

- పైగా గలీజు మాటలతో అవమానం



జయభేరి, హైదరాబాద్ :

ఓటీటీలో వారం వారం ప్రసారం అవుతున్న 'రిసార్ట్' సిరీస్ నిర్వాహకులపై నటి అనుగ్రహ నంబియార్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ సిరీస్‌లో శ్రీనిధి పాత్రకు సంతకం చేశాక షూటింగ్ మొదలుపెట్టలేదని, ఇతర ఆఫర్లు ఒప్పుకోవద్దని చెప్పడంతో నాలుగు నెలలుగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నానని ఆమె వాపోయారు. కనీసం పారితోషికం ఇవ్వకపోగా సరిగ్గా భోజనం కూడా పెట్టలేదన్నారు. దీంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యానని, పరిస్థితి విషమించి ఉంటే తాను కచ్చితంగా చనిపోయేదాన్నంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## అన్నా అన్నందుకు చితకబాదిన ఎస్సై

జయభేరి, కరీంనగర్ :

అన్నా అన్నందుకు సెలూన్ వ్యక్తిపై ఎస్ఐ దాడికి దిగాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఖాన్ పురాలో ఎస్ఐ దాష్టీకం ఇది. స్థానిక సెలూన్కు వెళ్లిన త్రీటౌన్ ఎస్ఐ చందర్, తనను అన్నా అని పిలిచినందుకు రాములు అనే వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి కు దిగాడ. ఆగ్రహంతో బూతులు తిడుతూ సదరు వ్యక్తిని చితకబాదాడు.

# మహిళల భద్రత రక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం

జయభేరి, పరవాడ:

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెన్నెలపాలెం గ్రామంలో బండారు అప్పలనాయుడు కళ్యాణ మండపం లో ఆదివారం మహిళల భద్రత మరియు రక్షణ అంశాలపై పరవాడ సీఐ ఆర్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన చట్టాలు, వారి హక్కులు మరియు రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరంగా అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా శక్తి యాప్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్, జీరో ఎఫ్ఐఆర్ నమోదు విధానం వంటి అంశాలను వివరించారు సంఘటనలు జరిగిన అనంతరం మాత్రమే కాకుండా, నేరాలు జరగకముందే నివారించే దృక్పథంతో పోలీసులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ క్రమంలో పాఠశాలలు, కాలేజీలలో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, బిజీ సెంటర్లు మరియు బస్ స్టాప్‌ల వద్ద అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి ఈవ్ టీజింగ్ వంటి ఘటనలను అరికట్టడం, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళలు ఎదుర్కొనే కుటుంబ సమస్యలు సహా అన్ని రకాల సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే, సానుకూల దృక్పథంతో పరిశీలించి తగిన పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాల నివారణ, మహిళలపై జరుగుతున్న సైబర్ క్రైమ్స్ నుండి రక్షణ, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత అవసరాన్ని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలతో పాటు వారి ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళల గౌరవం కుటుంబం నుండే ప్రారంభమవుతుందని, సమాజం మొత్తం కలిసి మహిళల భద్రతకు కట్టుబడి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 పైగా మహిళలు పాల్గొనగా వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ మంజుల వాణి, మహిళా నాయకులు వెన్నెల వరలక్ష్మి, సతివాద జ్యోతి, పావని నాయుడు, అలాగే ఇందిరా ప్రియదర్శిని, జయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే ఎస్సైలు మహాలక్ష్మి, భీమరాజు మరియు పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.








## దంతాలపల్లి నూతన ఎస్సైగా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ

- పిల్లల రాజు మహబూబాబాద్ రూరల్ కు బదిలీ

జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్ 27 :

మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి రవి కుమార్ బదిలీపై గంగారం మండలం నుండి దంతాలపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చట్టాన్ని కాపాడుతానని ఆయన అన్నారు, ఇక్కడ ఎస్ఐగా గతంలో పనిచేసిన పిల్లల రాజు మహబూబాబాద్ రూరల్ ఎస్సైగా బదిలీపై వెళ్లడం జరిగిందని తెలియజేశారు.

# పాత్రికేయులకు హెల్మెట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకురాలు మడక శివ పార్వతి

జయభేరి, పరవాడ:

నిత్యం వార్తల సేకరణలో, హడావుడిగా విధులు నిర్వహించే జర్నలిస్టుల భద్రత కోసం బిజెపి నాయకురాలు మడక శివపార్వతి పరవాడ లోని జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలు గురించి తెలుసుకుంటే భయాందోళనకు గురికావాల్సి వస్తుందని, ఎంత జాగ్రత్తగా వెళ్లిన ఎక్కడో దగ్గర ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని అని అన్నారు. అందులోనూ వార్తల సేకరణ కొరకు ప్రతిరోజు మండల పరిధిలో ద్విచక్ర వాహనాలపై తిరిగే జర్నలిస్టుల భద్రత కోసం తనకు తోచిన సహాయంగా ఈ హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టమని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఒక ప్రమాదం జరిగితే తద్వారా ఆ వ్యక్తి వెనుక ఒక కుటుంబమే రోడ్డును పడతారని గుర్తుపెట్టుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మడక రమేష్ నాయుడు, బంతి కోరు గోవిందరాజు, సంపంగి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబానికి బియ్యం అందజేత



జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 26 :

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన శ్యాగ రామచందర్ మరణించడంతో ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యం, గ్రామానికి చెందిన జూపల్లి రమణమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. శ్యాగ రామచందర్ కుటుంబానికి గ్రామ సర్పంచ్ బొత్త రాములు 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు కాంగ్రెస్ నాయకులు పెద్ద గొల్ల కిష్టయ్య ఓబిసి అధ్యక్షుడు జూపల్లి తిరుపతి గ్రామ ఉపాధ్యక్షుడు శ్యాగ బాలరాజు, వార్డు సభ్యుడు గడిపే నర్సింలు, శ్యా గ మల్లేశం, గడిపే సత్యనారాయణ, కనకరాజు, కనకయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల వెంకటేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆలేటి శ్రీశైలం, బ్యాగరీ అశోక్ పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలు బంద్

జయభేరి, పరకాల, ఏప్రిల్ 26:

ది తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, అఖిల భారత అసోసియేషన్ పిలుపును అనుసరించి, డీలర్ల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 27, 2026 (సోమవారం) నాడు రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నట్లు పరకాల మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రకటించింది. డీలర్లు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు ముఖ్యంగా ఎఫ్ ఓ ఎల్ విధానం, లింక్ ప్రొడక్ట్స్ బలవంతపు విక్రయం, డీలర్ మార్జిన్ పెంపు అవసరం, హెచ్ టీ, బి టీ కాటన్ అంశం, ఎక్స్‌పైరీ స్టాక్స్ సమస్య, సాంపిల్ కలెక్షన్‌లో ఇబ్బందులు ఇలా పలు సమస్యలపై ప్రభుత్వము కంపెనీలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను పూర్తిగా మూసివేసి బంద్‌ను విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. రైతులకు, ప్రజలకు సమస్యలపై అవగాహన కల్పిస్తూ షాపుల ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. డీలర్ల ఐక్యతే తమ బలం అని, సంఘటితంగా పోరాడితేనే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ బంద్‌కు రైతులు, ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పరకాల అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

# ప్యూరీ ఫైడ్ వాటర్ తో ఆరోగ్యానికి మేలు యువత స్వయం శక్తితో ఎదగాలి

జయభేరి, దేవరకొండ :

ప్యూరీ ఫైడ్ వాటర్ తో ఆరోగ్యానికి మేలు జరుగుతుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ ప్యూరీ ఫైడ్ వాటర్ ఫిల్టర్ ల షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలి అని ఆయన అన్నారు. ప్రభుత్వం యువతను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్యూరీ ఫైడ్ వాటర్ ఫిల్టర్ ల షాప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జార్పుల లోక్య నాయక్, నీల రవికుమార్, ముత్యాల రవి, BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ముత్యాల చంద్రశేఖర్, వడత్య బాలు, జమీర్ బాబా, ముదిగొండ హరిదాస్, తరి గోవర్ధన్, నేతాల వెంకటేష్, నల్లగాసు కృష్ణయ్య, షాప్ యజమాని నీలం కొండల్ తదితరులు ఉన్నారు.




## అవినీతి అధికారుల అహంకారానికి సర్కార్ చెక్!




జయభేరి, అమరావతి:

ప్రజా సేవలో ఉంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అధికారులు, తాము చేసేది అవినీతి అని తెలిసినా.. వ్యవస్థల మధ్య ఉన్న లొసుగులను వాడుకుని తప్పించుకోవచ్చనే ధీమాతో ఉండటం ఈ మధ్య కాలంలో ఎక్కువైంది. దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన శాంతి వ్యవహారం ఇందుకు పరాకాష్ట. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైనప్పటికీ, తానేదో బాధితురాలినన్నట్లుగా న్యాయస్థానాలను ఆశ్రయించి తిరిగి పోస్టింగ్ తెచ్చుకోవడం ప్రభుత్వ అధికార గర్వాన్ని సవాలు చేయడమే. అయితే, అక్రమార్కుల ఆటలు సాగనివ్వబోమని ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.

తొలుత సస్పెన్షన్‌పై కోర్టుకెళ్లి స్టే తెచ్చుకుని, తిరిగి విధుల్లో చేరిన ఆమె చేసిన ప్రయత్నం ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది. కానీ, ప్రభుత్వం ఇక్కడ పట్టు వదలకుండా ఆమె అక్రమ సామ్రాజ్యాన్ని ఒక్కొక్కటిగా బయటపెట్టింది. కేవలం శాఖాపరమైన చర్యలకే పరిమితం కాకుండా, ఏసీబీ రంగంలోకి దిగి ఆమె కూడబెట్టిన బహుళ అంతస్తుల భవనాలు, బినామీ ఆస్తులు, భారీ నగదు లావాదేవీల చిట్టాను బయటపెట్టింది. ప్రభుత్వ వ్యవస్థను ధిక్కరించి సవాలు చేసిన అధికారికి, అదే వ్యవస్థ ద్వారా అసలు రంగు బయటపెట్టడం ద్వారా ప్రభుత్వం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.

అవినీతి సొమ్ముతో కోట్లు గడించిన శాంతి, చివరకు చట్టం ముందు మోకరిల్లాల్సి వచ్చింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఆమెను అరెస్టు చేశారు. గతంలో పనిచేసిన చోట దేవాదాయ భూముల విషయంలో, ఆలయ నిధుల వినియోగంలో ఆమె చేసిన అక్రమాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా విచారణలో బయటపడుతున్నాయి. జైలుకు వెళ్లిన నేపథ్యంలో ప్రభుత్వం ఆమెపై మరోసారి సస్పెన్షన్ వేటు వేసింది. ఇది కేవలం ఒక అధికారిపై తీసుకున్న చర్య మాత్రమే కాదు, అవినీతికి పాల్పడి 'మేనేజ్' చేయొచ్చనే భ్రమల్లో ఉన్న మిగిలిన అధికారులందరికీ ఒక గుణపాఠం.

ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రజల ఆస్తులకు కాపలాదారులుగా ఉండాలి. కానీ, శాంతి వంటి వారు దేవుడి సొమ్మును కూడా వదలకుండా మింగేస్తూ, మళ్లీ సుద్దపూసల్లాగా చట్టాలను తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూడటం సమాజానికి చేటు. అవినీతి చేసిన వారు మిడిసిపడితే ఫలితం ఇలాగే ఉంటుందని ఈ ఘటన నిరూపించింది. ఎంతటి వారైనా చట్టానికి లోబడి ఉండాల్సిందేనని, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి జైలు గోడలే దిక్కని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం ఇలాంటి విషయంలో రాజీ పడకుండా వ్యవహరించడం వల్ల సామాన్య ప్రజల్లో పాలనపై నమ్మకం పెరుగుతుంది. అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపడమే కాకుండా, వారు వ్యవస్థలను తప్పుదోవ పట్టించకుండా కఠినమైన నిబంధనలు అమలు చేయడం ఇప్పుడు తక్షణావసరం.



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడలో నేరెళ్లాస్ కిచెన్ & వైబ్ ఇన్ థియేటర్ ఘనంగా ప్రారంభించారు. అతిధులుగా పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్. వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి నిర్వాహకులు తరుణ్, వికాస్ లకు శుభాకాంక్షలు తెలిపి, నాణ్యమైన సేవలు వినియోగదారులకు అందించాలని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగ్రామ్, జలగం శరత్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

జయభేరి, మేడిపల్లి

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయములో ఘనంగా అమ్మవారి జయంతి ఉత్సవాలు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కుల దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినారు, అందులో భాగంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రభుత్వం తరపున వాసవి మాతకు పట్టు వస్త్రాలను సమర్పించినారు, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ప్రభుత్వం తరపున డిండి తహసిల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ హాజరైనారు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పందిరి జ్యోతి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ నీలా సంజీవ్ కుమార్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పానగంటి మల్లయ్య వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త సుబ్బారావు సావిత్రి వాసవి క్లబ్ అధ్యక్షులు అతుకూరి ఆంజనేయులు కార్యదర్శి బెల్దర్ రవీందర్ వాసవి వనిత క్లబ్ కార్యదర్శి బెజవాడ మల్లీశ్వరి ఐపీసీలు గోవిందు కొండయ్య బెల్దే మాధవి లకుమారపు మల్లయ్య ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదేళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ వాసవి క్లబ్ సభ్యులు పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




## 27న పాలిసెట్ ప్రాథమిక కీ విడుదల

పాలిటెక్నిక్ డిప్లొమాలో ప్రవేశాలకు శనివారం నిర్వహించిన పాలిసెట్ పరీక్షకు 92% మంది అభ్యర్థులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశాల కోసం 1,77,581 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 1,63,008 మంది పరీక్ష రాశారు. ప్రశ్నపత్రానికి సంబంధించిన ప్రాథమిక 'కీ'ని ఈ నెల 27న విడుదల చేయనున్నారు. ఫలితాలను మే 5న వెల్లడించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

## వీకెండ్ పార్టీల హంగామా..

జయభేరి, రాయదుర్గం :

రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఖాజాగూడాలో వీకెండ్ పార్టీల హంగామా.. In Som Na Pub లో శనివారం అర్ధరాత్రి ఆఫ్టర్ పార్టీ పేరుతో రచ్చ. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున 4 గంటల వరకు పార్టీలు డీజే, ఆటలు పాటలతో రాత్రంతా శబ్ద కాలుష్యం. పబ్ ఇరువైపులా కిలోమీటర్ మేరకు వాహనాల పార్కింగ్. వీకెండ్ సమయంలో భారీ ట్రాఫిక్ జామ్. మద్యం మత్తులో యువత గొడవలు, హడావుడి బౌన్సర్ల వ్యవహారం వల్ల స్థానికుల్లో భయం.. నిద్రలేమితో ఇబ్బందులు పడుతున్న స్థానికులు.. ఆఫ్టర్ పార్టీ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..





# మసాజ్ కోసం రూ. 7.25 లక్షలు ఖర్చు:

అంజు కురియన్ 'ఓం శాంతి ఓసానా' చిత్రంలో నటించింది, ఇది నజ్రియా నటించిన విడుదలతో దృష్టిని ఆకర్షించింది. అంజు కురియన్ 2015లో అల్ఫోన్స్ పుతిరన్ రెండవ చిత్రం 'ప్రేమమ్'లో కూడా నటించారు. 2017లో వచ్చిన 'చెన్నై టు సింగపూర్' చిత్రంతో తమిళంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఇక తెలుగులో ఇదం జగత్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న అంజు.. తాజాగా బాలి ద్వీపానికి వెకేషన్ కోసం వెళ్లింది. అయితే బాలిలో ఆమె చేయించుకున్న ఖరీదైన స్పా మసాజ్ గురించి ఓ వీడియోను ఇన్‌స్టాలో పంచుకుంది. జపాన్ లో అత్యంత ఖరీదైన స్పా మసాజ్ అంటూ దాని బిల్లును పంచుకుంది. అందులో ఆమె చెప్పినట్లు ఆ మసాజ్ ధర రూ. 7.25 లక్షలు. బాలిలో అంత పెద్ద మొత్తంలో డబ్బు కేవలం 4k అని రాసుకొచ్చింది. ప్రస్తుతం అంజు షేర్ చేసిన వీడియోతోపాటు ఆ బిల్లు చూసి నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు.




# వెంకటేష్ డైట్ సీక్రెట్ ఇదే..

## ఐదేళ్లు ఆయనతో పనిచేశా కాబట్టి చెబుతున్నా..

తెలుగు సినిమా పరిశ్రమలో దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న చంద్ర మహేష్, ఇటీవల ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ఇంటర్వ్యూలో విక్టరీ వెంకటేష్ వ్యక్తిత్వం, నిర్మాత సురేష్ బాబుతో తన అనుబంధం, తన శిష్యులుగా పనిచేసి నేడు అగ్ర దర్శకులుగా రాణిస్తున్న వారి గురించి అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. వెంకటేష్ బాబు గురించి మాట్లాడుతూ, ఆయన మొదటి నుండి డివోషనల్ గా, ఆధ్యాత్మికంగా ఉండేవారని, లొకేషన్ లో ఎక్కువ మెడిటేషన్ చేస్తూ లేదా నిశితంగా పరిశీలిస్తూ ఉండేవారని చంద్ర మహేష్ తెలిపారు. అప్పట్లో వెంకటేష్ అంత ఓపెన్ అయ్యేవారు కాదని, రిజర్వ్‌డ్ గా ఉండేవారని, ఇప్పుడు ఆ ఆధ్యాత్మిక స్వభావం అందరికీ స్పష్టంగా తెలుస్తోందని వివరించారు. నిర్మాత సురేష్ బాబుతో తనకున్న బలమైన బంధాన్ని, వారిద్దరి మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని గురించి చంద్ర మహేష్ ప్రస్తావించారు. శివయ్య సినిమా కథ సెట్ కావడానికి తనే కారణమన్న చంద్ర మహేష్, ఆ సినిమా పెద్ద హిట్ అయినప్పుడు సురేష్ బాబు తనను ఎంతగానో మెచ్చుకున్నారని గుర్తు చేసుకున్నారు. "మేము వద్దన్నాము మా నాన్నని సినిమా చేయొద్దు అన్నాము. సరే మహేష్ వాళ్ళతో... చేద్దాం అని అన్నారట. ఏదో మంచి కథ తెచ్చి చేశారు. ఎలాగో హిట్ కొడతారులే అనుకున్నాను. పెద్ద హిట్ కొట్టారు. ఇటువంటి స్టాఫ్ నాకు అవసరం" అని సురేష్ బాబు అన్న మాటలను పంచుకున్నారు. ఇటీవల సురేష్ బాబును కలిసినప్పుడు, "నీలాగా పని చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ నువ్వు వెళ్ళిపోయిన తర్వాత నాకు దొరకలేదయ్యా. అలా నీలాగా బాధ్యతగా ఉన్న డైరెక్టర్ కూడా నాకు దొరకలేదు" అని సురేష్ బాబు తనపై ఉన్న నమ్మకాన్ని చెప్పినట్లు చంద్ర మహేష్ తెలిపారు. మంచి స్క్రిప్ట్ తో మళ్ళీ సినిమా చేయమని సురేష్ బాబు ప్రోత్సహించారని ఆయన చెప్పారు. తన స్టూడియోలో మహేష్‌లాంటి కమిట్మెంట్ ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్లను వెతకమని మేనేజర్లకు సురేష్ బాబు చెబుతుంటారని కూడా చంద్ర మహేష్ వెల్లడించారు. వెంకటేష్ ఇప్పుడు మాత్రమే కాదు, కెరీర్ ప్రారంభం నుండి కూడా చాలా ఆధ్యాత్మికంగా ఉండేవారని చంద్ర మహేష్ తెలిపారు. షూటింగ్ సమయాల్లో కూడా ఖాళీ దొరికితే ధ్యానం చేసుకునేవారని, చాలా రిజర్వ్‌డ్‌గా ఉండేవారని పేర్కొన్నారు. తన బాడీని మెయింటైన్ చేయడానికి చాలా కఠినమైన ఆహార నియమాలను పాటిస్తారని డైరెక్టర్ వివరించారు. ఆయన షూటింగ్ లొకేషన్‌లో తన ఇంటి నుండి తెచ్చుకున్న ప్రత్యేకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకునేవారు. ఆయన డైట్ లో ఎక్కువగా ఆయిల్ లేని పదార్థాలు, ఉడికించిన కూరగాయలు, తక్కువ క్యాలరీలు ఉండే ఆహారం ఉండేది. ఫారిన్ నుండి వచ్చిన కొత్తలో కూడా ఆయన తన ఫిజిక్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండేవారని, అందుకే ఇప్పటికీ అంత ఫిట్ గా ఉన్నారని చెప్పారు.

# పోలీస్ఆఫీసర్ తిరుపతి తడాఖా



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రలుగా రూపొందుతున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకుడు. వడ్డేపల్లి శ్రీవాణీనాథ్‌ర, యశ్వంత్ రాజ్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో సముద్రఖని 'తిరుపతి' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు.ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోలీస్ ఆఫీసర్ తిరుపతిగా అద్భుతమైన స్క్రీన్ ప్రెజన్స్‌తో సముద్రఖనిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రమేశ్ కుశేందర్‌రెడ్డి, సంగీతం: గ్యాని, నిర్మాణం: మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రై.లిమిటెడ్.



# విశాల్‌కి జోడీగా..

తమిళ అగ్రహీరో విశాల్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మకుటం'. సూపర్‌గుడ్ ఫిల్మ్స్ పతాకంపై 99వ సినిమాగా ఆర్బీ చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. అంజలి ఇందులో విశాల్‌కి జోడీగా నటిస్తున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. అంజలి, విశాల్ కలిసి ఓ కాన్సెప్ట్ వీడియోని విడుదల చేశారు. అంజలికి కథ చెప్పేందుకు ఒక దర్శకుడిగా విశాల్ వెళ్లడంతో ఈ వీడియో మొదలైంది. వీడియోలో ఇద్దరి సంభాషణ సెటైర్లతో ఫన్‌గా సాగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నదని మేకర్స్ తెలిపారు. విశాల్ హీరోగా నటిస్తూ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని కూడా నిర్వర్తిస్తున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

# అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న సామాన్యుడి కథ



'దర్శకుడు విఘ్నేష్‌రాజా గొప్ప సినిమా తీశాడు. అతని పేరు భవిష్యత్‌లో బాగా వింటారు. అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న ఓ సామాన్యుడి కథ ఇది. నిర్మాత సపోర్ట్ వల్లే సినిమా బాగా వచ్చింది. నమిత ప్రతిభ గల నటి. కెమెరా ముందు విశ్వరూపం చూపించింది. మంచి నటీనటులు ఇందులో భాగమయ్యారు. జీవి ప్రకాశ్ అద్భుతమైన పాటలు ఇచ్చాడు. గ్లోబల్‌గా నచ్చే కాన్సెప్ట్ ఇది. ఏప్రిల్ 30న వస్తుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి' అని తమిళ అగ్ర నటుడు ధనుష్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'కర'. మమితా బైజు కథానాయిక. విఘ్నేష్ రాజా దర్శకుడు. ఐషరీ కె.గణేశ్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడారు. అతిథిగా విచ్చేసిన సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ 'గొప్ప టీమ్ పనిచేసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని నా నమ్మకం. నటుడిగా నాకు ధనుష్ ఆదర్శం. ఈ సినిమాలో ఆయన అద్భుతంగా నటించినట్టు ట్రైలర్ చెబుతున్నది. అందరితోపాటు నేనూ ఈ సినిమాకోసం ఎదురుచూస్తున్నా. ఆల్‌ది బెస్ట్ 'కర' టీమ్' అని సాయిదుర్గతేజ్ అన్నారు. కె.ఎస్.రవికుమార్, కుష్మిత గణేశ్ తదితర చిత్రబృందంతోపాటు దర్శకులు వెంకీ అట్లూరి, బుచ్చిబాబు సానా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**